# సంక్షేమానికి చిరునామా తెలంగాణ



జ్యోతినగర్ : అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- అభివృద్ధి పనులకు భూమిపూజ

గోదావరిఖని, అక్టోబర్ 2: సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి చిరునామాగా నిలుస్తున్నదని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధి ఆరో డివిజన్‌లో పద్మనాయక కల్యాణ మండపం నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి కులసంఘం ఆత్మగౌరవ భవనాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతునిచ్చి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా, రామగుండంలో గులాబీ జెండాను ఎగుర వేయాలన్నారు. ఇక్కడ నగపాలక డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు చెప్యాల రామారావు, మెట్టుపల్లి అనిల్‌రావు, సాగర్‌రావు, కాల్వ శ్రీనివాస్, గంగ శ్రీనివాస్ ఉన్నారు.

**అభివృద్ధి పనులకు భూమిపూజ**

జ్యోతినగర్, అక్టోబర్ 2: ఎన్టీపీసీ పట్టణ పరిధి రెండో డివిజన్‌లో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. స్వశక్తి సంఘం భవన నిర్మాణం, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. మూడో డివిజన్‌లోని న్యూపోరట్‌పల్లిలో మున్సిపల్ సీసీ రోడ్డు, జంగాలపల్లిలో కమ్యూనిటీ హాల్, మేడిపల్లిలో రేణుకాఎల్లమ్మ గుడి ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మేడిపల్లి గౌడ కులస్తులు బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేయడంపై అభినందించారు. అభినందనీయమన్నారు. ఇక్కడ రామగుండం నగరపాలక డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, రమణారెడ్డి, బీఆర్‌ఎస్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు చెప్యాల రామారావు, నాయకులు కుమ్మరి శారద, బుర్ర శంకర్‌గౌడ్, మెట్టుపల్లి అనిల్‌రావు, మల్లికార్జున్ గౌడ్, సిద్ధ శంకర్, చెప్యాల సత్యనారాయణరావు, గోశిక శ్రీనివాస్, రాజు, తదితరులు ఉన్నారు.

**కౌశికహరి దంపతులకు సన్మానం**

కార్మిక నేత కౌశికహరి, 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశికలత దంపతులు తమ అనుచర వర్గంతో ఆదివారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. రామగుండంలోని వారి ఇంటికి వెళ్లిన బీఆర్‌ఎస్ నాయకులు కౌశికహరి దంపతులు, కౌశిక భరత్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు ఇక్కడ మున్సిపల్ కార్పొరేటర్లు కన్నూరి సతీశ్‌కుమార్, అమ్రిన్ ఫాతిమా సలీంబేగ్, మాడిశెట్టి రవి, డాక్టర్ ముస్తాఫా, ఇసంపల్లి తిరుపతి, సిరంశెట్టి శ్రీనివాస్, ఉప్పర లక్ష్మణ్, శివరాత్రి గంగాధర్, అతరుద్దీన్, సాంబశివరెడ్డి, నరేశ్, వంశీ, రమేశ్, మల్లేశ్, కృష్ణమూర్తి, సాధన్, శ్రీనివాస్, షేక్ తనీవర్, అనిల్, వీ కుమార్, వెంకన్న, శంకర్, అరుణ్, మొండయ్యఉన్నారు.

**మహాత్ముడి మరో జన్మే సీఎం కేసీఆర్**

కోల్‌సిటీ, అక్టోబర్ 2: గాంధేయ మార్గంలోనే రాష్ట్రాన్ని సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్.. మహాత్ముడి మరో జన్మ అని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గోదావరి ఖని ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం కేసీఆర్ సాకారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మేయర్ అనిల్ కుమార్, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, కార్పొరేటర్ ఇంజపురి పులెందర్, అడ్డాల స్వరూప, నాయకులు పాల్గొన్నారు.


# నిధుల మంజూరుపై హర్షం



సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ధర్మారం,అక్టోబర్ 2: ధర్మారం,ఎలిగేడు మార్కెట్ల అభివృద్ధికి రూ.1.15 కోట్ల నిధులు మంజూరు కావడంపై హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ధర్మారం మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కటౌట్లకు పాలాభిషేకం చేశారు. ధర్మారం ఏఎంసీతో పాటు ఎలిగేడు ఉప మార్కెట్ అభివృద్ధి కోసం రూ.1.15 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, కృషి చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బుచ్చిరెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు, మార్కెట్ కార్యదర్శి సరోజ, ఏఎంసీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, డైరెక్టర్లు నాడెం శ్రీనివాస్, గుండా సత్యనారాయణ రెడ్డి, సందినేని కొమురయ్య, సాగల కొమురేశం,అజ్మీరా తిరుపతి నాయక్, మిట్ట సత్తయ్య,రేగుల లక్ష్మి, దేవి వీరేశం, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, బీఆర్‌ఎస్ మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యులు పూస్కూరు రామారావు, ఎగ్గెల స్వామి, యూత్ నాయకులు ఎండీ ఆజాం బాబా, బాలసాని తిరుపతి పాల్గొన్నారు.

# ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి



లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నియర్ అండ్ డియర్ సభ్యులు

కోల్‌సిటీ, అక్టోబర్ 2: మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని నియర్ అండ్ డియర్ స్వచ్ఛంద సంస్థ వేడుకగా నిర్వహించింది. స్థానిక మార్కండేయ కాలనీలో సోమవారం శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాను ప్రధానిగా ఉన్న కాలంలో వైట్ రెవల్యూషన్, గ్రీన్ రెవల్యూషన్ పేరిట పాలు, వ్యవసాయ ఉత్పత్తులను పెంచే ప్రణాళికలతోపాటు దేశంలో తొలిసారిగా మహిళా కండక్టర్లను నియమించిన ఘనత ఆయనదేనని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమరేందర్, దామెర శంకర్, కార్పొరేటర్ దయాకర్, కో-ఆప్షన్ వంగ శ్రీనివాస్, దయానంద్ గాంధీ, మేజిక్ రాజా, డాక్టర్ సురేంద్ర నెహ్రూ, ఉపేందర్, మురళీధర్, డాక్టర్ నారాయణ, బెండె నాగభూషణం గౌడ్, కనకయ్య, జనార్దన్ ఉన్నారు.

## ఇక నుంచి నిత్యాన్నదానం

- లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం నిర్ణయం

కోల్‌సిటీ, అక్టోబర్ 2: ఇప్పటివరకు లయన్స్ క్లబ్‌లోని సభ్యుల పుట్టిన రోజుతోపాటు ఇతర ముఖ్యమైన రోజుల్లో మాత్రమే మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా అన్నదానం చేస్తున్నామని, ఇక నుంచి ప్రతి రోజూ కొనసాగించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం నిర్ణయించింది. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా అన్నదానం చేపట్టారు. అంతకుముందు స్థానిక ప్రధాన చౌరస్తాలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి , క్లబ్ వైస్ గవర్నర్ కోదండరాం, ఆర్సీ అశోక్, సెక్రెటరీ బంక కళావతి రామస్వామి, ట్రెజరరీ మనీషా అగర్వాల్, స్ఫూర్తి క్లబ్ అధ్యక్షుడు గోపాల్ రావు, శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు ముకుందరెడ్డి, గంగాధర్, మగువ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీవాణి, సెక్రెటరీ సునీత, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.



పెద్దపల్లి : సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

# పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్ భరోసా

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- 88 మందికి చెక్కులు పంపిణీ

పెద్దపల్లి, అక్టోబర్2: పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కొండంత భరోసానిస్తున్నదని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజక వర్గంలోని 88 మందికి సోమవారం క్యాంపు కార్యాలయంలో రూ. 33,74, 388 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. జిల్లా రైతు సమితి కో ఆర్డినేటర్ అనంతరెడ్డి , ఎంపీపీలు బండారి స్రవంతీ శ్రీనివాస్, రమాదేవి, ఎన్ సంపత్, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉప్పు రాజ్‌కుమార్, ప్రేమచందర్ రావు, భిక్షపతి, శ్రీధర్, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే దాసరికి కృతజ్ఞతలు**

పెద్దపల్లిలో మున్నూరు కాపు సంఘ భవనానికి 30 గుంటలు కేటాయించడంపై మున్నూరు కాపు సంఘం నాయకులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ , ప్రజాప్రతినిధులు, నాయకులు ఉప్పు రాజు, లైశెట్టి భిక్షపతి, పెంచాల శ్రీధర్, కొమిరిశెట్టి శ్రీకాంత్, పూదరి చంద్రశేఖర్, ఉనుకొండ సునీల్, గండు రంగయ్య, జాపతి రాజు, సొల్లూరి రాజిరెడ్డి, లక్కాకుల లింగయ్య, వెన్నం రవీందర్, కల్వల శంకర్, దామోదర్, శ్రీను, ఇట్యాల కొండయ్య, దాసరి శ్రీనివాస్, లవన్ కుమార్ , కొంతం భాస్కర్, గణపతి, రాజేశ్, పాల్గొన్నారు.

**రక్తదాతకు సన్మానం**

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 2: రంగాపూర్ గ్రామానికి చెందిన సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్ డీఎంఆర్ యువసేన పేరుతో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటి వరకు 90 సార్లు ఆయన రక్తదానం చేయగా మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేత, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి సన్మానించి అభినందించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 2 : మన చుట్టు పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డివిజన్ జీఎం ఎల్‌వీ సూర్య నారాయణ ఉద్యోగులకు సూచించారు. సోమవారం సెక్టార్-3 డిస్పెన్సరీలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్‌ను ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలల్లో అక్టోబర్ 31 వరకు పని స్థలాలలో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాలు, కాలనీల సుందరీకరణలాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత స్ఫూర్తితో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్‌ను మన డివిజన్‌ను ముందు వరుసలో నిలుపాలన్నారు. ఆనంతరం ఆసుపత్రి ఆవరణలో అధికారులతో కలిసి జీఎం చీపుర్లతో చెత్తాచెదారాన్ని ఊడ్చి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం అబ్దుల్ సలీం, ఏరియా రక్షణాధికారి బీ. రవిందర్, డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్, డీజీఎం(సి) ధనుంజయ్, డీజీఎం(ఎ) ఎర్రన్న, డీజీఎం(స్టోర్స్) సుజన్ మోహ్రా, డీజీఎం హరినారాయణ, పీఈ రాజాజీ, డాక్టర్ మహిపాల్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దాపూర్‌లో చేప పిల్లలు అందుకుంటున్న ముదిరాజ్ కులస్తులు

## చేప పిల్లల పంపిణీ

జూలపల్లి, అక్టోబర్ 2 : పెద్దాపూర్ జీపీ పరిధిలోని కుర్మపల్లె కుంటలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార శాఖ అధికారి భాస్కర్‌నాయక్ సోమవారం చేప పిల్లలు పంపిణీ చేశారు. మండలంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు 5 లక్షల పై చిలుకు చేప పిల్లలు పంపిణీ చేశామని వెల్లడించారు. ఇక్కడ ఫిషర్‌మెన్ స్వామి, ఫీల్డ్‌మెన్ రాజు, సంఘం అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, నాయకులు చొప్పరి కన్కయ్య, చొప్పరి బుచ్చయ్య, పెద్దపల్లి ఆనంద్, రాయలింగం, లక్ష్మీనర్సయ్య, మల్లయ్య, లచ్చయ్య పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రావడం లేదని

జ్యోతినగర్, అక్టోబర్ 2: ఎన్టీపీసీ పట్టణ పరిధి ఐదో డివిజన్ మల్కాపూర్‌లో గీట్ల సత్యనారాయణరెడ్డి(44) అనే యాష్‌బ్రిక్స్ వ్యాపారి సోమవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎన్టీపీసీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపంతో ఇంట్లో సిలింగ్ ఫ్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అతనికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.